# నీల పెళ్ళి

ఎ. రామశాస్త్రి

"రేపు సప్తమినాడు నా పెళ్ళి మాస్టారూ! మీరు తప్పకుండా రావాలి"

నీల మాటలకి నేను లిటరల్‌గా స్టన్ ఐపోయాను.

నీలముందు అలా అవాక్కై నిలబడి పోడం నాకేం కొత్తకాక పోయినా, ఇంత షాకెప్పుడూ తిన్లేదు.

నేనెందుకిలా షాక్ ఫీలయ్యానని మీకు సందేహం రావచ్చు. ఒకవేళ నీలని నేను ప్రేమిస్తున్నానేమోనని మీరు అనుమానపడవచ్చు. సహజమే!

అవును! నీలని నేను ప్రేమిస్తున్నాను!

○ ○ ○ ○

నేను కొత్తగా ఈవూరు ట్రాన్స్ఫరై వచ్చిన మొట్ట మొదటిరోజున మంచి ఇల్లు చూడమని మా కో-టీచర్సుతోటి, ఎందుకయినా మంచిదని, నేను క్లాస్ టీచర్‌గా ఉన్న నైన్త్‌క్లాస్ విద్యార్థుల తోటి చెప్పాను.

క్లాసు ఐపోయిన వెంటనే నీల ఇంకో అమ్మాయితో కలిసి స్టాఫ్‌రూమ్‌లో వున్న నాదగ్గర కొచ్చేసింది సేరుగా.

నేను 'ఏం కావాలమ్మా' అని అడగబోయేలోపల

"నాపేరు నీల మాస్టారు! అర్జంటుగా నాకో వంద రూపాయలివ్వండి" అంది.

నేను ఆ అమ్మాయి ఎదుట మొదటిసారిగా అవాక్కై నిల్చున్నాను.

"అలా చూస్తారేవిటి మాస్టారు? చప్పున ఇవ్వండి! ఇంటి దగ్గర్నుంచి కబురొచ్చింది. హాఫ్ డే లీవ్ పెట్టి వెళ్ళిపోతున్నాను.

వీళ్ళింటి పక్కనే ఓ మంచి డాబా ఇంట్లో ఓ పోర్షను ఖాళీగా ఉందిట: దాని అద్దె అసలు వంద రూపాయలట; పాత వాళ్ళు మారటంతో, ఇంటావిడ నూటేఖై ఐదుకి పెంచదల్చుకుందిట: 'తను చెప్తే మాత్రం వందకే ఇస్తుందట. అందుకని చప్పున వంద రూపాయలివ్వాలట. లేకపోతే ఈలోగా ఎవరేనా ఆ పోర్షన్ని ఎగరేసుకు పోతారుట".

నిజమే! అదివరకు బొంబాయి, హైదరాబాదు అనుకున్నాము కానీ బెజవాడలో కూడా ఇళ్ళు దొరకడం చాలా కష్టమైపోయింది మధ్య!

ఆ సాయంత్రం పెళ్ళి ఇల్లు చూశాను. నూటయాభయి ఐనా ఇచ్చి చేరచ్చు అనేట్టుంది ఇల్లు. అన్ని ఫెసిలిటీసు లున్నాయి. టౌనుకి సెంటర్‌లో ఉంది. ముఖ్యంగా మాస్కూలుకి దగ్గర్లో ఉంది. మధ్యాహ్నమే నీల అడ్వాన్సివ్వడంతో ఇల్లు చక్కగా కడిగి ముగ్గులు పెట్టి ఉంచారు.

అట్లా నీల రికమండేషను మీద ఆ మర్నాడే ఆ యింట్లో చేరాము.

ఆ యింటికొచ్చి మూడునెల్లే అయినా. నీల మాఇంట్లో బాగా చనువైపోయింది,






మా అమ్మాయి శ్రీదేవికూడా నైన్త్‌క్లాసే అవడంతో వాళ్ళిద్దరూ బాగా ఫ్రెండ్సైపోయారు. వాళ్ళిద్దరూ అంతఘంచి ఫ్రెండ్సవ్వడానికి ఇంకో కారణం ఉంది.

నీల ఎక్స్‌ట్రోవర్ట్. పధ్నాలుగేళ్ళ ప్రాయంలో అంతటి ఎక్స్‌ట్రోవర్ట్‌ని నా జీవితంలో చూళ్ళేదు. ఎప్పుడూ ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉండేది. చుట్టూఉన్న వాళ్ళకి ఊపిరి సలపనిచ్చేదికాదు. ఈఅమ్మాయికి పూర్తిగా వ్యతిరేకం మా శ్రీదేవి. నా ఒక్కడితో తప్ప వాళ్ళమ్మతోకూడా ఎక్కువగా మాట్లాడేది కాదు. అందుకే వాళ్ళిద్దరూ అంత దగ్గిరయ్యారేమో నని స్తుంది నాకు అప్పుడప్పుడు.

## నాకిష్టం

అమ్మకు పాపంటే ఇష్టం
పాపకు జాబిలంటే ఇష్టం
చాలామందికి కథలంటే ఇష్టం
కొందరికి కవితలంటే ఇష్టం
నాకుమాత్రం మానవత గల
మానవుడంటేనే యిష్టం!

ద్వైతా కృష్ణకుమారి

నీల నా స్టూడెంటులందర్లోకి తెలివైన పిల్ల. ఆ తెలివితోపాటు ఈ అమ్మాయితో లోకం మంచవుతుందో, చెడటంటుందో తెలీదు కానీ, ఇంకో లక్షణం కూడా ఉండేది.

పొగరు!

తను అనుకున్న పని రామ రావణు లడ్డమైనా చేసి తీరేది. చిత్రమేమిటంటే ఆపని చేసినట్టు మనకి చేసింతర్వాతకానీ తెలియనీదు-ఇందుకేనేమో, నాకు ఆ అమ్మాయంటే ఇష్టమేర్పడింది.

ఎందుకో తెలియదుగానీ, నేనంటే ఆ అమ్మాయికి కూడా మంచి అభిప్రాయమే ఉంది.

"ఆ రోజు మొట్టమొదట చూసీ చూడగానే నాకెందుకో మీరు అందరి లాంటి వారు కారనిపించింది. తరవాత తరవాత మీ మాటలూ, చేష్టలూ నా ఊహ నిజమని ఋజువు చేశాయి" అంది నీల ఓసారి.

ఎలా ఋజువైందో తనకీ, ఆ దేవుడికే తెలియాలి!

○ ○ ○ ○

అట్లాంటి నీల..............."నా పెళ్ళి మాష్టారూ." అంటే, తను చెప్పే వింతలు విన డానికి ఎప్పుడూ ఎంత సంసిద్ధంగా ఉన్నా, ఆశ్చర్య పోకుండా ఉండ లేక పోయాను.

"ఏమిటాలోచిస్తున్నారు మాష్టార్జూ? సుందరి గుర్తొచ్చిందా?"

నాకు చప్పున కళ్ళు తడి అయ్యాయి. ఎంత తెలివైందీ పిల్ల! నిజంగా నాకు సుందరే గుర్తొచ్చింది.

○ ○ ○ ○

ఆ రోజు శ్రావణ మంగళవార మను కుంటాను, మా యింట్లో పేరంటం, హడావుడి! సుందరి ఆరోజే నాకూ నీలకీ పరిచయమైంది.

లోపలంతా ఆడవాళ్ళున్నారుకదా అని బైట లాన్‌లో కుర్చీ వేసుక్కూర్చుని పేపరు చదువుకుంటున్నాను. ఇంతలో అలికిడైతే తలెత్తి చూశాను.

ఓ పన్నెండేళ్ళ అమ్మాయిని చెయ్యి పుచ్చుకుని బరబర లాక్కొస్తోంది నీల.

"ఈ తాయిలారు పేరు సుందరిట మాష్టారూ! మనకు చెప్పకుండా పెళ్ళి చేసేసుకుంది!"

ఆ అమ్మాయి చెయ్యి వదిలేసి, తను వెళ్ళిపోయింతర్వాత సీరియస్‌గా అడిగింది.

"పెళ్ళంటే ఏమిటి మాష్టారూ"

అవును! పెళ్ళంటే ఏమిటి?!

నేనేదో సమాధానం చెప్పబోయేంతల తనే అంది.

"పెద్దవారు మీరే చెప్పలేకపోతున్నారే. ఇంక నాకూ సుందరికీ పెళ్ళంటే ఏం తెలుస్తుంది మాష్టారూ?"

ఆరోజే అనుకుంటాను, "శారదాబిల్లు" గురించి నీలకి చెప్పాను.

○ ○ ○

"ఇప్పుడే చెప్తున్నాను మాష్టారు! మీరు వచ్చి ఆశీర్వదించకపోతే నా పెళ్ళి జరుగదు,



స్త్రీజీవితం
ఎంతో అందమైన ...లో
ఒకభాగం ఖ...



ఖటావ్‌వారి టెర్లిన్‌సా చీరలు

Rediffusion/K/1618g/TL

తెలియలేదు.

o o o

ఆరోజు తలనొప్పిగా ఉండడం చేత, మధ్యాహ్నం నుంచి సెలవు పెట్టి, వర్క్సింతా అసిస్టెంట్ హెచ్. ఎమ్ కి అప్పజెప్పి ఇంటికి వచ్చేశాను.

ఇంట్లో అడుగు పెట్టగానే

"నీలకి పెళ్ళవుతుందోయ్! శుభలేఖ, నీల రాసిన ఉత్తరం వచ్చాయి. ఆ డ్రాయర్ మీదున్నాయి చూడండి"

అంది శాంతం.

ముందు శుభలేఖ చూశాను.

నీల నన్ను ఆశ్చర్యపరిచే బుద్ధి పోనివ్వకుండి కాదు.

శుభలేఖలో ఇలా వుంది.

వధువు: చి. సౌ. నీల, ఎం. ఏ.

వరుడు: వి. సుధాకర్, ఎం.ఎస్సి. (టెక్)

ఆలోచించి చూస్తే నాకు ఆశ్చర్యపడాల్సిన అవసరం కన్పించలేదు.

యస్, ఇట్స్ వెరీమచ్ లైక్ నీల!

ఉత్తరం విప్పాను.

"మాష్టారూ!

పెళ్ళంటే ఏమిటని అడిగావారోజు గుర్తుందా మీకు?

నేను మీకిప్పుడు చెప్పగలను మాష్టారూ!

ఆరోజు పోలీసులకి ఎవరు యిన్ఫామ్ చేసింది మీకు ఆరోజే తెలుసునని నాకు తెలుసు. ఇప్పుడు బావకీ, మీకూ, నాకూ తప్ప ఇంకెవరికీ తెలీదు.

కానీ మానసికంగా పరిపక్వత వచ్చిం తర్వాత పెళ్ళి చేసుకోడంలో ఎంత ఆనందం ఉందో ఇప్పుడే తెలిసింది మాష్టారూ!

తప్పకుండా వస్తారు కదూ?

శ్రీదేవినీ, అత్తయ్యగార్ని రేపే బండెక్కించండి.

మీ శిష్యురాలు
నీల"

నా ఆశానేత్రాలకి వందల, వేల, నీలా, సుధాకర్లు పసుబ్బట్టలతో నవ్వుతూ కనిపిస్తున్నారు. ■


100 ml బాటిలు కొని

87 పైసలు ఆదా చేసుకోండి

'క్రివేణి' ఇంకు




ఇప్పుడు లాభకరమైన ప్యాకింగులో
100ml పాలిథీన్ బాటిల్సులో దొరుకుచున్నది.
100ml బాటిలు 1కి వెల రు. 2-80
60ml బాటిలు 1కి వెల రు 2-20
(స్థానిక పన్నులు అదనం)
వినియోగదార్ల లాభమునకుగాను ప్రకటించుచున్నాము.

తయారు చేయువారు :
కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ
751, తిరువ తియూరు హైరోడ్, మద్రాసు-600081




# యండమూరి వీరేంద్రనాథ్

## సీరియల్

# డబ్బు డబ్బు